నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
ఆదివారం
5-5-2024
పేజీలు5



తారస్థాయికి చేరిన

## బీజేపీ ప్రచార డ్రోన్ వివాదం

- బిజెపి నాయకులుపై బూడి వర్గీయులు దాడి - డిప్యూటీ సీఎం, ఎంపీ అభ్యర్థి బూడిపై బిజెపి నాయకులు ఫిర్యాదు- రంగంలోకి దిగిన ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ - రణరంగంగా మారిన తారువ



**దేవరాపల్లి, ఏప్రిల్ 4 మేజర్ న్యూస్** : మండలంలోని తరువా గ్రామంలో కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తరపున నిర్వహించిన ప్రచారంలో భాగంగా బిజెపి జెండాతో కూడిన డ్రోన్ ను ఎగరవేయడంతో వివాదం రేగింది. వైసిపి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు పై రెక్కీ నిర్వహిస్తున్నారని ఆరోపణతో డ్రోన్ ఎగరేస్తున్న బిజెపి కార్యకర్తలపై ఎంపీ అభ్యర్థి బూడితో సహా ఆయన వర్గీయులు దాడి చేశారు. ఈ దాడిలో లక్షల విలువైన డ్రోను ధ్వంసం అయింది. వైసిపి నాయకుల చేతిలో దెబ్బలు తిన్న బిజెపి కార్యకర్తలు చొప్ప గంగాధర్, కొమర అప్పారావు, పాండురంగారావు, సాయికృష్ణ స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం మధ్యాహ్నం ఫిర్యాదు చేశారు. దీంతో ఈ వివాదం చిలికి చిలికి గాలి వానలా మారింది. బిజెపి కార్యకర్తలపై దాడి జరిగిందన్న విషయం తెలుసుకున్న కూటమి కార్యకర్తలు హుటా హుటిన దేవరాపల్లి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. బాధితులకు మద్దతుగా కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ రావడంతో ఈ వివాదం మరింత పెరిగింది. తక్షణమే డిప్యూటీ సీఎం వైసీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు పై కేసు నమోదు చేయాలని సీఎం రమేష్ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బూడి దౌర్జన్యాలు ఇక సాగమని, ఇక్కడితో దౌర్జన్యాలు ఆగకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తరువాత గ్రామంలో జరిగిన సంఘటనను పరిశీలించడానికి వైసిపి ఎంపీ మిగతా 2లో

## స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

-కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించిన సి.ఈ.ఓ



అనకాపల్లి, మే 4, సూర్య ప్రతినిధి: స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతి ఓటరూ వోటుహక్కు తప్పక వినియోగించుకునేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. శనివారం ఆయన అనకాపల్లి కలెక్టరు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించారు. వివిధ విభాగాల ద్వారా ఎన్నికల ప్రక్రియకు అనుసరిస్తున్న విధానాలను గుర్చి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి సి.ఈ.ఓ. కు వివరించారు. చెక్ పోస్ట్ లవద్ద నిఘా, జి.పి.ఎస్. వాహన ట్రాకింగ్, వెబ్ కాస్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్, ఫిర్యాదుల విభాగం, హోమ్ ఓటింగ్ విధానాలాను గుర్చి వివరించారు. వివిధ విభాగాల నోడల్ అధికారులను పరిచయం చేసారు. ముందుగా ఎం.సి.ఎం.సి. రుమ్ లో ఏర్పాటు మిగతా 2లో

# ఒంటిరి..

# ప్రెస్టేషన్‌లో ఎంవీవీ..!

కాపుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యులు డుమ్మా

ప్రజల నుంచి కనిపించని స్పందన

ప్రచారంలోనూ నాయకులు, కార్యకర్తలపై అసహనం



(మల్లవరపు శ్రీనివాసరావు)
'సూర్య' ఉత్తరాంధ్ర ప్రధానప్రతినిధి

ప్రచారంలోనూ.. తాయిలాల పంపిణీలోనూ తన దైన శైలిలో తొలుత ఔరా అనిపించుకున్న తూర్పు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రచారంలోనూ, ఓటర్లను ఆకట్టుకోవడంలోనూ వెనకబడుతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎన్నికల ప్రచారం కార్యక్రమాల్లో ఆయన క్యాడర్ పట్ల, ఓటర్ల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఆశించిన ఫలితం కనుచూపులో కనిపించకపోవడంతో ఎంవీవీ తీవ్ర అసహనానికి గురవుతున్నారని, ఈనేపథ్యంలో ఆయన చర్యలు అభ్యంతరకరంగా ఉంటున్నాయని అతని సన్నిహితులు వ్యాఖ్యానిస్తున్నారు. నష్ట నివారణ చర్యలకు దిగుతున్న అధిష్టాన పెద్దలు సైతం పరిస్థితిని చక్కదిద్దలేకపోవడం గమనార్హం. ఇందులో భాగంగా శుక్రవారం ఎంవీవీ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో నియోజకవర్గంలోని కాపు నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దీనికి సుమారు 50 నుంచి 70 మంది వరకూ కాపు కుల పెద్దలు హాజరు కావాల్సి ఉన్నా కేవలం 16 మంది చోటా మోటా నేతలు మాత్రమే హాజరు కావడం పరిస్థితికి అద్దం పడుతోంది. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు కూడా ముఖం చాటేస్తున్నారని సమాచారం. ఇందుకు కారణం ఇటీవల కాలంలో ఎంవీవీ వీరి పట్ల వ్యవహరించిన తీరే అని క్యాడర్ సైతం గుస గుస లాడుతున్నారు. ఇక నియోజకవర్గంలో బలమైన యాదవ సామాజికవర్గం నేతలు సైతం ఎంవీవీకి మొండి చేయి చూపుతున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. యాదవ సామాజిక వర్గం నుంచి పార్టీ టికెట్టు ఆశించిన భంగపడిన మేయర్ హరివెంకటకుమారి, అక్కరమాని వర్గీయులు ఎంవీవీకి వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇక మరో నేత వంశీకృష్ణశ్రీనివాస్‌యాదవ్ వర్గీయులు సంగతి సరేసరి. ఎంవీవీ ఓటమే లక్ష్యంగా ఈ వర్గం పావులు కదుపుతోంది.

కొంపముంచుతున్న దుందుడు చర్యలు..

2019 జేడీ లక్ష్మీనారాయణ ఎన్నికల బరిలో నిలవడంతో అదృష్టం కొద్దీ స్వల్ప ఓట్ల మెజార్టీతో ఎంపిగా గెలిచిన ఎంవీవీ అయిదేళ్ళ కాలంలో లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు తప్ప రాజకీయంగా పూర్తిగా వెనకబడ్డారని చెప్పక తప్పదు. సొంత కాడ్యర్‌ను ఏర్పాటు చేసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారు. సొమ్ముంటే చాలు రాజకీయాల్లో చక్రం తిప్పవచ్చన్న గుడ్డి నమ్మకంతో అయిదేళ్ళలో దుందుడుగు వ్యవహారాలు మిగతా 2లో

# ఎదురీదుతున్న ఆ నలుగురు

- ఓటర్లు చేజారకుండా నానా తంటాలు..! -పరాభవం అంచున కురువృద్ధులు -టిడిపి కి కలసి వచ్చిన అవకాశం..!



మెరకముడిదాం మేజర్ న్యూస్ మే 4 మెరకముడిదాం మండలం లో ఇన్నాళ్లూ రాజకీయంగా స్వపక్షం, విపక్షం తేడా లేకుండా అందరినీ ముప్పు తిప్పలు పెట్టి, సొంత పార్టీ వారినే ఇబ్బందులకు గురిచేసిన అధికార పార్టీ లో ఆ నలుగురు సీనియర్లు లో ఇప్పుడు కొత్త టెన్షన్ మొదలైంది. ఈ సారి ఎన్నికలలో ఆ నలుగురికీ ఓటర్లు నుంచి గట్టి ఎదురు దెబ్బ తగిలే అవకాశం కనిపిస్తోంది. ఆ నాలుగు పంచాయితీ లలో ఇంతవరకూ పెత్తనం చెలాయిస్తూ, తమ వర్గం నాయుకులను కొందరిని కావాలనే పోమ్మన లేక పొగ పెట్టి బయటకు పంపించేసి సమస్యలు కొని తెచ్చుకొన్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వైసిపి లోని విసిగి వేసారి పోయిన కొందరు ప్రథమ శ్రేణి నాయకులు కు గౌరవం లేదని, అధిష్టానం నకు పలు మార్లు ఫిర్యాదులు కూడా చేసారు. ఫిర్యాదుతో వారికి మరిన్ని సమస్యలు ఎదురవ్వడంతో ఆ పార్టీ లో ఇమడలేక ఆ నాలుగు పంచాయితీల్లో ప్రథమ శ్రేణి నాయకులు టీడీపీలో చేరిపోయారు. ఈ కారణంగా అధికార పార్టీ కి చెందిన నాలుగు పెద్ద పంచాయితీ లపై ఓట్ల రూపంలో తీవ్ర ప్రబావం పడే అవకాశం స్పష్టంగా కనబడుతోంది. దీంతో ఆ నాలుగు పంచాయితీ సీనియర్లు ఆందోళనకు గురైనట్లు తెలుస్తోంది."చెరపకురా చెడేవు"అన్నట్లు వారు చేసుకున్నదే వారికి రివర్స్ అయినది. రాబోయే ఎన్నికల్లో తమ బలం తగ్గితే అధిష్టానం దగ్గర పరిస్తితి ఏమిటన్నది ఆ నలుగురు ఆందోళనకు గురవుతున్నట్లు సమాచారం. సీనియర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న నాలుగు పంచాయితీలలో సోమలింగాపురం, చినబంటుపల్లి, గర్భాం, బైరీపురం పంచాయితీల నుండి ఒక వర్గం వెల్లి పోవటంతో సీనియర్లు ఢీలా పడ్డారు. అయితే ఇదే సమయం లో లోటును భర్తీ చేసుకొనేందుకు వైసిపి లో కొందరు జూనియర్లు పార్టీకి బలం చేకూర్చే విధంగా కొన్ని పంచాయితీల్లో పని చేస్తున్నారని బోగట్టా! ఇదిలా ఉండగా ఇంత కాలం మండలం లో మకుటం లేని మహారాజుల్లా రాజకీయ పెత్తనం చేసిన ఆ నలుగురు సీనియర్లు రాజకీయంగా విపక్షం వారినే కాకుండా స్వపక్షం వారినీ కూడా ఇబ్బందులకు గురి చేసి ఇంతటి పరిస్తితిని కోరి కొని తెచ్చుకున్నారని ఆ నలుగురి పై విమర్శలూ లేకపోలేదు. ఈ కారణంగానే వైసిపి లో అసమ్మతి మిగతా 2లో

## పాత కాపులతో 'పంచకర్ల' పయనం

ఎన్నికల ఫండ్ పేరిట అక్రమ వసూళ్లు-కూటమిని కలుపుకోని జనసేన నేతలు -ఒంటరి ప్రచారంతో గట్టెక్కేనా...!



విశాఖపట్నం, మే 4 , మేజర్‌న్యూస్ : పెందుర్తి కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు జనసేన కోటాలో బరిలో ఉన్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ తరపున ఈ నియోజక వర్గంలో పోటీ చేసి గెలుపొందారు. ఈ విషయాన్ని కూటమి నేతలు దృష్టిలో పెట్టుకుని సీటు ఖరారు చేశారు. అయితే పంచకర్ల ఒంటెత్తు పోకడతో ఎవరినీ పట్టించుకోకుండా ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో టీడీపీ నేతలు ప్రచారానికి గానీ... ఎన్నికల వ్యూహంలో గానీ కనిపించకుండా పోయారు. ఇదిలా ఉంటే ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన టీడీపీ సీనియర్ నేత బండారు సత్యన్నారాయణ మూర్తి సీటు కేటాయించకపోవడంపై మొదట్లో టీడీపీ శ్రేణులు సహాయ నిరాకరణ చేశాయి. బండారుకు ఊరట కలిగించే విధంగా టీడీపీ అధినేత చంద్రబాబు మాడుగుల సీటు కేటాయించిన తర్వాత బండారు వర్గం మెత్తపడింది. అధిష్టానం కూటమి అభ్యర్థికి సహకరించాలని పదే పదే చెబుతున్నప్పటికీ పంచకర్ల ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో టీడీపీ శ్రేణులు పంచకర్ల ప్రవర్తనకు విసుగుపోయి ప్రచారానికి దూరమైపోయారు. దీంతో బండారుకు మద్దత్తు తెలిపేందుకు టీడీపీ నేతలు మాడుగుల నియోజక వర్గానికి తరలిపోయారు. ఇదే నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వెంట తిరిగిన అనుచరగణానికి ప్రాధాన్యత ఇవ్వడంతో బండారు వర్గం క్రమేపీ దూరం జరిగింది. ఇప్పుడు పాత కాపులతో పంచకర్ల చేస్తున్న పయనంపై సొంత గూట్లోనే అసంతృప్తి నెలకొంది. గతంలో ప్రజారాజ్యం పార్టీలో ఉన్న నేతలు కొంతమంది పంచకర్ల వెంట తిరుగుతూ ఎన్నికల ఫండ్ పేరిట దాందా నిర్వహిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. పెందుర్తి నియోజక వర్గంలో దాదాపుగా 100 నుంచి 150 రెస్టారెంట్స్ ఉన్నాయి. ఒక్కో రెస్టారెంట్ నుంచి రూ. 50 వేలు ఫండ్ కింద ఇవ్వాలని యజమానులకు పంచకర్ల వర్గం అల్టిమేటం జారీ చేసినట్టు మిగతా 2లో

## ప్రచారంలో దూసుకుపోతున్న 'గంటా'



**విశాఖపట్నం, మే 4, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా ఆనందపురం మండలం తర్లువాడ పందలపాక పాలవలస పలు గ్రామాల్లో ఉపాధి కూలీల సాధక బాధకాలను తెలుసుకుంటూ తన తండ్రి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తరపున ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు ..ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రతి గ్రామంలో మంచి నీరు సమస్య చాలా ఎక్కువ గా ఉంది..అలాగే డ్రైనేజీ వ్యవస్థ చూస్తూ ఉంటే ఎక్కడికక్కడ మురికి నీరు పేరుకపోయి దోమల తో ప్రజలు చాలా మిగతా 2లో

6 న తాళ్లపాలెంలో

## ప్రధాని మోడీ సభ



**అనకాపల్లి, మే 3 , సూర్య ప్రతినిధి**

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో ఈనెల 6వ తేదీన నిర్వహించే బహిరంగ సభలో పాల్గొనన్నారని అనకాపల్లి బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ మిగతా 2లో

## బాలయ్యబస్సు యాత్ర కు విశేష స్పందన



**చోడవరం, మే 4 ,మేజర్ న్యూస్-** రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలంటే వీజనరీ, పాలనలో అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడును గెలిపించాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, హిందూపురం ఎమ్మెల్యే, నందమూరి బాలకృష్ణ అన్నారు. రావికమతం మండలం కొత్తకోట లో శనివారం రాత్రి బస్సు యాత్ర నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలకృష్ణ మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. రాక్షస పాలన అంతమొందించడానికి టిడిపి, బిజెపి, జనసేన కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భయపడితే బెదిరేది లేదని, కూటమి విజయానికి ప్రతి మిగతా 2లో

స్టీల్ ప్లాంట్ , గంగవరం కార్మికులు

## అమర్‌నాథ్ కు వ్యతిరేకం

-సమస్యలే పట్టని అమర్ కు ఓటు అడిగే హక్కు లేదు... ఓటు వేయం



గాజువాక ,4 ,మేజర్ న్యూస్-జగన్ మేనిఫెస్టో కాదని అమర్ వేరే మేనిఫెస్టో స్టీల్ ప్లాంట్, గంగవరం పోర్టు నిర్వాసితుల సమస్యలే పట్టని కోడిగుడ్డు మంత్రివిశాఖపట్నం స్టీల్ ప్లాంట్, అదానీ గంగవరం పోర్ట్ కార్మికుల సమస్యలు పట్టని వైసిపి అభ్యర్థి గుడివాడ అమర్ నాథ్ కు ఓటు అడిగే హక్కు లేదని నిర్వాసిత గ్రామాల కార్మికులు అంటున్నారు. గాజువాక నియోజకవర్గం లో వైసీపీ అభ్యర్థిని గెలిపించడానికి నిర్వాసిత గ్రామాల ప్రజలు కార్మికులు సిద్ధంగా లేమని బహిరంగనే మిగతా 2లో

## దాశరధీపురం నుండి కాలిగాం వరకు ఎమ్మెల్యేరెడ్డి శాంతి మోటార్ సైకిల్ ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న యంపి అభ్యర్థి పేడాడ తిలక్



ఏజెన్సీ లో అరకు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి

## కొత్తపల్లి గీత ఎన్నికల ప్రచారం



పాలకొండ, మేజర్ న్యూస్ పాలకొండ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ అరకు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థిని కొత్తపల్లి గీత సీతంపేట ఏజన్సీలో విస్తృతం గా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలం లో మారుమూల గ్రామాలైన శిలగాం, మల్లి ,కుసుమి గ్రామాలలో పలువురు ఓటర్లను కలిసి ఓటు ను అభ్యర్థించారు. ఈ సందర్భంగామిగతా 2లో

సీఎం జగన్మోహన్ రెడ్డి తోనే

## ఉత్తరాంధ్ర అభివృద్ధి



## విశాఖ దశా దిశా మారేది జగనన్న ప్రభుత్వంలోనే

విశాఖ రాజధానిగా చేసుకుందాం. - ఉత్తరాంధ్రని అభివృద్ధి చేసుకుందాం - మీ ఆదిపడుచుని ఆశీర్వదించండి పశ్చిమ నియోజకవర్గం ప్రచారంలో బొత్స ఝాన్సీ



### దాశరథీపురం నుండి కాలిగాం వరకు

## ఎమ్మెల్యేరెడ్డి శాంతి మోటార్ సైకిల్ ర్యాలీ

కొత్తూరు ఏప్రిల్ 04(మేజర్ న్యూస్ ) పాతపట్నంనియోజకవర్గం కొత్తూరు మండలం దాశరథీపురంనుంచి కలిగాం వరకు వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్డిశాంతి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో పార్లమెంట్ అభ్యర్థి పేడాద తిలక్ పాల్గొన్నారు. మండలంలో గల వైసీపీ కార్యకర్తలు, మండల స్థాయి నాయకులు దాశరథీపురం నుండి శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన ఈ ర్యాలీ నీలకంఠ పురం, ఎన్ని రామన్నపేట మెట్టూరు బిట్ 1,బిట్ 2, గునభద్ర ఆర్ ఆర్ కాలనీ, గునభద్ర, కలిగాం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. దాశరథీ పురం నుండి ఎమ్మెల్యే రెడ్డి శాంతి తన ప్రచార వాహనం డ్రైవింగ్ చేస్తూ ర్యాలీ లో పాల్గొనడం పలువుర్ని ఆమె ఆకర్షించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ రెండు సార్లు గెలిచి పార్లమెంట్ నియోజకవర్గం లో ఏమి అభివృద్ధి చేశారని, ఆ విషయం ప్రజలకు చెప్పాలని డిమాండ్‌చేశారు. తనకు ఈసారి పార్లమెంట్ సభ్యునిగా గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపిస్తానని అన్నారు. మాటలు తప్ప చేతలు కావని రామ్మోహన్నాయుడు నిరూపించారని దుయ్య బట్టారు. కూటమి అభ్యర్థుల్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రతీ సెంటర్లో ర్యాలీ నిలుపుదల చేసి ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రసంగించారు. జగనన్న సంక్షేమ పథకాలు కొనసాగించేందుకు వైసీపీ కి ఓటేసి మరో సారి తనకు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రెండోసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గం అభివృద్ధి చేస్తానన్నారు. అమలు చేయలేని హామీలను నమ్మొద్దని అన్నారు. ఆమె నడిపిన ప్రచార రథంలో ఆమె తనయులు శ్రావణ్ , ఓం్‌శ్రీకృష్ణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేతగోగుల వర ప్రసాదరారావు నాయుడు, కొత్తూరు కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, డైరక్టర్ గార రాజుల నాయుడు, కలమట రమేష్, తోట నందకుమార్, సర్పంచ్ లు యర్లంకి ధర్మారావు, పెదకోట సాదుబాబు, కొంచాడ వెంకటరమణ, కుంచాల రత్నాలు, తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం మూడు గంటలకు మోటార్‌సైకిల్ ర్యాలీ ప్రారంభ మౌతుందని రెడ్డి శాంతి కార్యాలయం ప్రకటించింది. ఎమ్మెల్యే శాంతి అనుకున్న సమయానికి రాకపోవడంతో సమయానికిదాశరథీపురం చేరుకొన్న నాయకులు, కార్యకర్తలుమండు టెండలో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

## ఒంటరి.. ప్రెస్టేషన్‌లో ఎంవీవీ..!

(మొదటి పేజీ తరువాయి)

నెరిపారన్న ఆరోపణలు ఉన్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే వెలగపూడిని కలవాలంటే ప్రజలు టీ తాగినంత సులువు, సమయం వెచ్చిస్తే పరిపోతుంది. వెలగపూడి కార్యాలయంలో ఉదయం పది గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ ఎప్పుడు వెళ్ళినా దర్శనం ఉంటుంది. వస్తున్న వారి కష్టసుఖాలు విని చేతనైన సహాయం వెనువెంటనే చేస్తారన్న నమ్మకం ఇప్పటికే తూర్పు ఓటర్లలో జీర్ణించుకుపోయింది. అదే ఎంపీగా కొనసాగిన ఎంవివిని కలవాలంటే గేటు సెక్యూరిటీని దాటుకుని బాడీగార్డులు, బౌన్సర్లను దాటి పర్సనల్ అసిస్టెంట్‌లను కలిసి వారు అనుగ్రహిస్తే గంటల సమయం తరువాత శ్రీవారిని కలవాలి. తీరా కలిసిన తరువాత వారి మూడ్‌ను బట్టి ప్రతి స్పందన ఆధారపడి ఉంటుంది. ఇదీ గత అయిదేళ్ళుగా విశాఖ ఎంపి ఎంవీవీ తీరు. వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి, సొంత ఆస్తులు సమకూర్చుకోవడానికి చూపిన శ్రద్ధ విశాఖపార్లమెంటు పరిధిలో అభివృద్ధి పరచడానికి చూపినట్టయితే కొంతైనా బాగుండేదన్న వాదనలు ఉన్నాయి.

ఎంవీవీ కొంపముంచిన డివైడర్..

నగరం నడిబొడ్డులో ఆశీలుమెట్ట, సంపత్‌వినాయగర్ ఆలయం సమీపంలోని మిషనరీకి చెందిన స్థలంలో ఎంపి నిర్మిస్తున్న భారీ ప్రాజెక్టుకు వాస్తు దోషం అన్న కారణంగా విఐపి రోడ్డులో రాకపోకలపై ఆంక్షలు విధిస్తూ రోడ్డుకు అడ్డంగా డివైడర్ ఏర్పాటుపై నగర ప్రజలు భగ్గు మంటున్నారు. దశాబ్దాల పాటు ఈ రోడ్డులో రాకపోకలకు ఎటువంటి ఆంక్షలు లేవు. మిషనరీ సంస్థకు చెందిన వందల కోట్ల రూపాయల విలువైన వివాదస్పద స్థలాన్ని పెద్దల సహకారంతో, పలువురు ప్రభుత్వ పెద్దల భాగస్వామ్యంతో ఎంవీవీ నిర్మాణ పనులు మొదలుపెట్టారు. అయితే తొలుత ఈ ప్రాజెక్టు పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వ పెద్దల సహకారం పూర్తిస్థాయిలో ఉన్నా ప్రతిపక్షాలు, మిషనరీ సంస్థ సభ్యులు అభ్యంతరాలు తదితర కారణాల వల్ల ప్రాజెక్టు పనులు కుంటుపడ్డాయి. దీనికి కారణం ఉత్తరం నుంచి వస్తున్న విఐపీ రోడ్డు పోటేనన్న భావనతో ఎంవీవీ జీవీఎంసి, ట్రాఫిక్ పోలీసులపై పెద్ద స్థాయిలో వత్తిడి తీసుకువచ్చి రోడ్డుకు అడ్డంగా డివైడర్లను ఏర్పాటు చేశారు. దీంతో సిరిపురం నుంచి రామాటాకీస్, స్వర్ణభారతి స్టేడియం వైపు వెళ్ళాల్సిన వారు చుట్టూ తిరిగి కాంప్లెక్స్ జంక్షన్ మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. దీనిపై అన్ని వర్గాల వారూ పోలీసు, జీవీఎంసీ అధికారులపై ఎంతగా వత్తిడి తీసుకువచ్చినా ఫలితం కనిపించ లేదు. దీనికి కారణం ఎంవీవీ అని భావిస్తున్న పట్టణ వాసులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంపి గా ఉండి ఏమీ చేయలేని ఎంవీవీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఏం చేస్తారో అని వీరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బీజేపీ ప్రచార డ్రోన్ వివాదం

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థి బూడి కుమారుడు రవికుమార్ తో కలిసి బయలుదేరిన సీఎం రమేష్ ను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొంతసేపు స్టేషన్ ఎదుట కార్యకర్తలతో పాటు సీఎం రమేష్ బైటాయించారు. సంఘటన స్థలాన్ని కచ్చితంగా పరిశీలి స్తామని బాధితులకు అండగా ఉంటామని ఆయన చెప్పడంతో పాటు తారు గ్రామానికి పరిశీలించడానికి బయలుదేరారు. వీరిని పోలీసులు నివారించలేకపోయారు. ఆ వెంటనే సీఎం రమేష్, కూటమి కార్యకర్తలు భారీ సంఖ్యలో కారువ గ్రామానికి తరలి వెళ్లారు. అప్పటికే గ్రామంలో బూడి వర్గీయులు మోహరించి ఉండడంతో తారువలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కొంతమేర పోలీసులు ఇరు వర్గాలను నివారించగలిగారు. అయితే తన ఇంటికి నేను వెళతానని బూడి కుమారుడు రవికుమార్ పట్టుబట్టడంతో పోలీసులు దగ్గరుండి ఇంటి వద్దకు తీసుకువెళ్లారు. దీంతో తండ్రి కొడుకుల మధ్య ఘర్షణ నెలకొంది. తరువాత గ్రామంలో సుమారు మూడు గంటలసేపు నాటకియ పరిణామం నెలకొంది. చివరగా అనకాపల్లి డిఎస్పి, పోలీసులు సీఎం రమేష్ ను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించే ప్రయత్నించడంతో వైసిపి వర్గీయులు అడ్డుకొని సీఎం రమేష్ కారును ధ్వంసం చేయడంతో డి.ఎస్.పి కారులో సీఎం రమేష్ ను దేవరాపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాత్రి 8 గంటల తర్వాత కూడా సీఎం రమేష్ ను అరెస్ట్ చేయడంతో కూటమి వర్గీయులు భారీ సంఖ్యలో పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ఈ వివాదం ఎంతవరకు దారితీస్తుందో వేచి చూడాల్సిందే

## బీజేపీ ప్రచార డ్రోన్ వివాదం

(మొదటి పేజీ తరువాయి)

చేసిన న్యూస్ వాచింగ్, కంప్లైంట్స్ విభాగంలో నిర్వహిస్తున్న పనులను నోడల్ అధికారి జి.వి.లక్ష్మి వివరించారు. ప్రకటనలు, సర్టిఫికేట్స్ మంజూరు, వివిధ టి.వి. ఛానళ్లు, సోషల్ మీడియాలలో వస్తున్న స్క్రోలింగ్స్, వెంటనే చేపడుతున్న చర్యలను గురించి వివరించారు.వివిధ వార్తా పత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై తీసుకుంటున్న చర్యలను చెప్పారు. అనంతరం సి.ఈ.ఓ. తాళ్లపాలెం, బయ్యవరం గ్రామాలలో జరుగుతున్న హోమ్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిసిసి ప్రత్యేకాధికారి డిడి ఫిషరీస్ పి.ప్రసాద్, ఎంసిసి నోడల్ అధికారి డిఏహచ్‌ఓ బి.ప్రసాద్, ఎక్స్ పెండీచర్ కమిటీ నోడల్ అధికారి ఎల్.డి.ఎం. సత్యనారాయణ తదితరులు

## పాత కాపులతో 'పంచకర్ల' పయనం

(మొదటి పేజీ తరువాయి)

హోటల్ యాజమాన్యాలు వాపోతున్నాయి. ఎన్నికల ముందే బల వంతపు వసూళ్లతో దందా చేస్తున్న పంచకర్ల వర్గం ఎన్నికల్లో గెలిస్తే మరింత దారుణంగా ఉంటుందని భావించి సహాయ నిరాకరణ చేయడానికి నిర్ణయించుకున్నట్టు భోగట్టా. పెందుర్తి నియోజక వర్గంలో ఇదే పంథా కొనసాగితే కూటమి అభ్యర్థి పంచకర్ల ఓటమి పాలయ్యే అవకాశాలున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న 'గంటా'

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు పడుతున్నారు.... ఇవన్నీ సక్రమంగా జరగాలంటే టిడిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు..ప్రభుత్వం వచ్చిన వెంటనే వాలంటీర్లు 10000 ఇస్తారని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు..వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. తన తండ్రి అదే అభివృద్ధి నేటి వరకు కొనసాగుతుందన్నారు.అభివృద్ధి జరగాలంటే అసెంబ్లీ , అభ్యర్థి. గంటా శ్రీనివాసరావు, పార్లమెంటరీ అభ్యర్థి శ్రీ భరత్ లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు...ఇది మన కోసం కాదని ... భావితరాల భవిష్యత్తు కోసమని.... ఈ నేపథ్యంలోనే తెదేపా,జనసేన, భాజపా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు.

### ఏజెన్సీ లో అరకు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి

## కొత్తపల్లి గీత ఎన్నికల ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

కొడిస పంచాయతీ జమ్మడగూడ గ్రామలో యున్నం చర్చిలో ఐదు గ్రామాల చర్చ్ ఫాస్టర్లు,వివిధ గ్రామాల సర్పం చులు ,ఎంపీపీ లతో కలసి గ్రామాలకు చెందిన ఓటర్లతో కలసి సమావేశం గీత నిర్వహించారు .ఈ సమావేశాల్లో పార్లమెంట్ అభ్యర్థిని కొత్తపల్లి గీత మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులకు,ఓటర్లకు వందనాలు తెలియ జేస్తూ. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఒక త్రిశులంలా కలిసి పని చేస్తున్నారని, వైసిపి రాష్ట్రంలో మధ్యపాన నిషేధం చేస్తానని అధికారంలోకి వచ్చిన తర్వాత నాసిరకం మధ్యం సరఫరా వలన సుమారు 35 లక్షలమంది అనారోగ్యం పాలయ్యారనీ, రాష్ట్రంలో హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తులు నాయకులుగా వైసిపి పార్టీలో చెలామణి అవుతున్నారని. నరేంద్రమోది రోజుకు 21 గంటలు దేశంకోసం, ప్రజలకోసం శ్రమిస్తున్నారని . మీ పిల్లల భవిష్యత్తు,రైతులకు సాగునీరు, ఉద్యోగాలు,ఉపాధి మహిళా సాధికారత,వృద్ధులకు ఆయుష్మన్ భారత్ ద్వారా 5 లక్షల మెడికల్ ఇన్సూరెన్స్ ప్రవేశ పెట్టారని,పవన్ కళ్యాణ్ మంచి ఆశయంతో రాష్ట్ర ప్రజలకోసం అనేక కష్టాలు పడుతున్నారని,కూటమి గెలుపుకోసం మనల్ని ఓట్లువేయమని అభ్యర్థిస్తున్నారని,రాష్ట్రంలో అనేకమంది మహిళలు కనిపించడం లేదని .గిరిజన యువతను కొంతమంది కావాలనే ఉపాధి పేరుతో వెళ్లి గంజాయి కేసుల్లో ఇరుక్కొని జైళ్ళల్లో అనేకమంది యువత మగ్గుతున్నారని అన్నారు. గిరిజనులకు న్యాయం జరగాలంటే ఎన్డీఏ బలపరచిన పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థిని కొత్తపల్లి గీతను, అసెంబ్లీ అభ్యర్థి నిమ్మక జయక్రిష్ణను గెలిపించాలని పలువురు ఓటర్లను అభ్యర్థన చేశారు.సీతంపేట ఏజెన్సీలో గిరిజనలు పడుతున్న కష్టాలు నాకు తెలుసని గతంలో ఎంపీగా పనిచేశానని ఇదే ఏజెన్సీలో ఫీడర్ వెహికల్స్ తో పాటు అంబులెన్సులు కూడా అందజేశానని, మరలా నాకు అవకాశం ఇవ్వాలని, మరల గిరిజనుల రుణం తీర్చుకుంటానని గిరిజనలను ఉద్దేశించి కొత్తపల్లి గీత మాట్లాడారు. ఈమె తో పాటు పాలకొండ టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ పడాల భూదేవి, వారాడా సుమంత్ నాయుడు, హిమరక ప్రసాద్ రావు, సవర మాలయ్యా, జయలక్ష్మి, గర్భనా సత్తి బాబు, చంద్ర రావు తో పాటు భారీ సంఖ్య లో కార్యకర్త లు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డి తోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

### 49వ వార్డు ఎన్నికల ప్రచారంలో కె కె రాజు

అక్కయ్యపాలెం మే 4మేజర్ న్యూస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు జీవీఎంసీ 49వ వార్డులో 49వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్రావు ఆధ్వర్యంలో సత్య నగర్ -1 సూర్యానగర్, మాణిక్యమ్మ కాలనీ, చాకలి గెడ్డ, డి -బ్లాక్ ఏ ఎస్ ఆర్ నగర్, ఎన్జీవోఎస్ కాలనీ, నెహ్రూ నగర్, పట్టభి రెడ్డి తోట, మసీద్ వీధి లలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో స్థానిక ప్రజలు ఆయనకు అడుగడుగునా హారతులు పట్టి స్వాగతించారు. ఈ సందర్భంగా గత ఐదు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే మన ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందుతుందని విశాఖ పరిపాలన రాజధాని అయితే చుట్టుపక్కల కూడా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు . ఇప్పటికే మన నియోజకవర్గంలో 1500 వందల కోట్లు పెట్టుబడితో ప్రసిద్ధి చెందిన రహేజా గ్రూపు వారి ఇనార్బిట్ మాల్ తీసుకురావడం జరిగిందని తద్వారా సుమారు 15000 మందికి ఉపాధి దొరకనుందని ఆయన అన్నారు. కావున ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు శ్రీ చౌక్కాకుల వెంకటరావుగారు,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు, 49వార్డు సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, యువజన విభాగం నాయకులు సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ దశా దిశా మారేది జగనన్న ప్రభుత్వంలోనే

విశాఖ పశ్చిమ,మే 4.విశాఖపట్నం దశా దిశా మారాలంటే మరోసారి వైయస్సార్సీపీ అధికారంలోకి రావాల్సిందేనని విశాఖ పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి బొత్స ఝాన్సీ అన్నారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేసుకుని, లక్ష కోట్ల రూపాయలతో విజన్ విశాఖతో అభివృద్ధి పనులు కావాలంటే ముఖ్యమంత్రి వైయస్ జగన్ తోనే సాధ్యమని ఆమె అన్నారు. విశాఖపట్నం నియోజకవర్గం కంచరపాలెం ప్రాంతంలో శనివారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక హ్యాపీ హోమ్స్, భవాని గార్డెన్స్ వీధుల్లో, శ్యామ్ నగర్ నుంచి మర్రిపాలెం ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా ఆనంద్ కుమార్ ను గెలిపించుకుని జగనన్నకు అండగా నిలవాలని అభ్యర్థించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి, ఫ్లై ఓవర్లు, ఆరు లైన్ల రోడ్లు, అంత ర్జాతీయ స్థాయి స్టేడియంలు తదితర మౌలిక సదుపాయాల విస్తరణ వైయస్ఆర్సీపీతోనే సాధ్యమని అందుకు ప్రజలంతా ఓటు ద్వారా మద్దతు పలకాలని బొత్స ఝాన్సీ విజ్ఞప్తి చేశారు. ఈ నియోజకవర్గంలోనే ఉందని, ఇక్కడి గళాన్ని పార్లమెంటులో వినిపించే అవకాశం కల్పించాలని ఆమె విన్నవించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి సంకల్పమైన ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధికి కలసికట్టుగా పాటుపడదామని అన్నారు. గడపగడపకు సంక్షేమ ఫలాలు అందాలంటే, ముఖ్యమంత్రిగా జగనన్నే ఉండాలని అందుకు ఆయన ప్రతినిధులుగా ఇక్కడి అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్న తనను, ఆనందకుమార్ ను తమ ఓటు ద్వారా ఆశీర్వదించాలనివిజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రిగా తాను చేసిన పనులను, అమలు చేసిన సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో స్పష్టంగా చెప్పిన గొప్ప వ్యక్తి మన సీఎం జగన్మోహన్ రెడ్డి గారిని అని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండడానికి, స్థానికంగా మరిన్ని పరిశ్రమలు రావడానికి, కుల మతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందడానికి వైయస్సార్సీపీ నే అధికారంలోకి రావలసిన అవసరం ఉందని ఆమె నొక్కి చెప్పారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని సెగ్మెంట్లలోనూ తమ పార్టీనే బలపరచాలంటూ కోరారు. ఈ ప్రచారంలో వైయస్సార్సిపి సీనియర్ నాయకులు రమణ కుమారి, పీలా ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. ప్రచారానికి వచ్చిన నాయకులకు స్థానిక హ్యాపీ హోమ్స్ ఓనర్స్ అసోసియేషన్ తాము ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలంటూ వినతి పత్రం సమర్పించారు.

## ఎదురీదుతున్న ఆ నలుగురు

(మొదటి పేజీ తరువాయి)

వర్గం ఇమడలేక టిడిపి లోకి వెళ్ళిపోయి వైసిపి లో ఆ నాలుగు పంచాయితీ నాయికులకు కునుకు లేకుండా చేస్తున్నారని సమాచారం. స్వపక్షం,విపక్షం అనకుండా అందరినీ ఏక రేవున ఇబ్బందులు పెట్టిన ఆ నలుగురి సీనియర్లు కు ఈ ఎన్నికలు సవాల్ గా నిలిచాయి.రాజకీయ ప్రత్యర్థులు మాత్రం వీరికి చెమటలు పట్టిస్తున్నారు. వీరి నుండి ఇబ్బంది పడ్డ ప్రతి ఒక్కరూ, స్వపక్షం,విపక్షం అంతా ఒక్కటయ్యారు. ఎలాగైనా వారిని ఏదో రకంగా రాజకీయ కోణంలో దెబ్బకొట్టాలని ప్రతిన బునారు.స్వపక్షం,విపక్షం అనకుండా ఆ నలుగురు నాయకుల పంచాయితీ లను బల హీన పరచాలని ప్రయత్నం లో అందరు ప్రత్యర్థులు సహకారం అందించారు.అందులో బాగంగా ఒక వర్గం టీడీపి లోకి వెళ్లేందుకు చెరో చేయి వేసారు.తద్వారా ప్రత్యర్థులు సక్సెస్ అయ్యారు. అధికారము ఉందికదా అని ఇబ్బందులు పెడితే ఇలానే జరుగుతుందని ఆ నలుగురికీ గుర్తు చేసారు.గౌరవం లేని పార్టీల్లో కొనసాగలేమని చెప్పి మరీ వైసిపి నుండి టిడిపి లో చేరారు అంటే పార్టీలో ఎంతటి అసమ్మతి ఉందో అర్ధం అవుతోంది. వైసిపి నాయకులు రావడంతో టిడిపిలో జోష్ పెరిగింది. ఇది టిడిపికి కలసి వచ్చిన అవకాశం. ఎవరు అవునన్నా, కాదన్నా ఆ నలుగురు సీనియర్ నాయుకులు ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయితీ లలో ఓటింగ్ కు భారీగా గండిపడే అవకాశం ఉందని అధికార పార్టీ లోని ఒక వర్గం ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. ఇన్నాళ్లూ గ్రూపులు పెంచి పోషిస్తూ వస్తున్న నాయుకులకు చివరకు ఆ గ్రూపుల వలన ముప్పు వచ్చే పరిస్థితులు కళ్ళ ముందు ఇప్పుడు కనబడుతున్నాయి. సోమ లింగాపురం పంచాయితీ లో వైసిపి సీనియర్ నాయకులు సిరువూరి.వాసు రాజు ,నానిరాజు, డాక్టరు రాజు లు వైసిపి గుడ్ బై చెప్పి టిడిపి లో చేరారు. చినబంటుపల్లి పంచాయితీలో మాజీ మండలాద్యక్షుడు కోట్ల.మోతిలాల్ నాయడు, జిల్లా విశ్రాంత ఉద్యోగి కోట్ల.సుగుణాకర రావు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ కృష్ణ మూర్తి నాయుడు లు టిడిపి లో చేరి వైసీపీ కి సవాల్ విసిరారు. అలాగే గర్భాం మేజర్ పంచాయితీ లో మాజీ మండలాధ్యక్షుడు కుమారుడు తాడ్డి. చంద్ర శేఖర్ తన అనుచరులతో చేరడంతో టిడిపికి బలం పెరిగే అవకాశాలు ఉన్నాయి. అలాగే బైరిపురం పంచాయితీలో పప్పుల కృష్ణ మిల్లీ కృష్ణ, మరి కొందరు నాయకులు చేరడం తో ఆ పంచాయితీ లో కూడా టిడిపికి బలం పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇలా అందరినీ టెన్షన్ పెట్టిన నాయుకులుకు ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ, వారిలోనే టెన్షన్ మొదలయిందని గుస గుసలు వినిపిస్తున్నాయి.

## 6 న తాళ్లపాలెంలో ప్రధాని మోడీ సభ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. శనివారం బిజెపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనకాపల్లి పర్యటనపై సీఎం రమేష్ మాట్లాడుతూ 6 తేదీ సోమవారం సాయంత్రం రాజమండ్రి నుండి కసింకోట మండలం తాళ్లపాలెంలో జరిగే బహిరంగ సభ కార్యక్రమం వేదిక వద్దకు హెలికాప్టర్ ద్వారా వస్తున్నారని అన్నారు. ఈ సభలో ప్రధానమంత్రి పాల్గొనడంతో అనకాపల్లి పరిశ్రమలు రావాలి సంక్షేమం కావాలి ,అభివృద్ధి జరగాలి అనే ప్రధాన ఎజెండాతో తాము ముందుకు వెళ్తున్నామని అన్నారు. అనకాపల్లి జిల్లాలో గ్రామపంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను దారి మళ్లించి గ్రామాల అభివృద్ధిలో నిర్లక్ష్యం వహించిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలందరూ బుద్ధి చెప్పాలని అన్నారు . ఏ గ్రామంలో వెళ్లిన మురికి కాలువలు , వెలగని వీధి దీపాలు దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనే సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారనీ అన్నారు. అలాగే అనకాపల్లి జిల్లాలో గల ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఉమ్మడి కూటమి అభ్యర్థులు, విశాఖ జిల్లాలో గల 5 అసెంబ్లీ అభ్యర్థులు మరియు ఎంపీ అభ్యర్థి భరత్ తో పాటు ,తుని, ప్రత్తిపాడుకు సంబంధించిన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా ఈ సభలో పాల్గొన్నారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు బుద్ధ నాగజగదీశ్వరరావు, భత్తుల తాతయ్య బాబు ,దాడి రత్నాకర్ ,బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కోటిని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీతోనే పేదల బతుకుల్లో వెలుగులు

పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్

విశాఖపట్నం, మే 4: నిరుపేదలకు కరోనా సమయంతో పాటు ఐదు సంవత్సరాలు ప్రభుత్వ పథకాలు నిర్విరామంగా అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని, ఈ ఎన్నికలలో ఓటు అడిగే హక్కు తమకు తప్ప మరే పార్టీకి లేదని విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. జీవీఎంసీ 59 వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ సురేష్ , వార్డ్ అధ్యక్షులు రేవళ్ల సత్యనారా యణ ఆధ్వర్యంలో కొత్త నక్కవానిపాలెం, చెక్ పోస్ట్, శ్రీ కృష్ణ సాయినగర్ లో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆనంద్ కుమార్ కి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. శ్రీ కృష్ణ సాయి నగర్ వాసులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గత 19 నెలలుగా పశ్చిమ నియోజకవర్గంలో అందిస్తున్న సేవలు, అదే విధంగా 225 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. టిడిపి ఎమ్మెల్యే గణబాబు ఎన్నికైన తరువాత ఒక్కసారైనా వచ్చి 59 వార్డు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకు న్నారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకముందే అభివృద్ధి పనులతో పాటు ఈ వార్డు ప్రజలకు సేవా కార్యక్రమాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి గా తనకు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి కి తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి, అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## స్టీల్ ప్లాంట్ , గంగవరం కార్మికులు అమర్‌నాథ్ కు వ్యతిరేకం

(మొదటి పేజీ తరువాయి)

చెప్తున్నారు.గాజువాక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్ నాథ్ తీరు అందర్నీ విస్మయపరుస్తోంది. ఏపీ వ్యాప్తంగా వైఎస్ జగన్ మండుటెండలో తిరుగుతూ వైసీపీ తరఫున విడుదల చేసిన మేనిఫెస్టోను అందరికీ వివరిస్తుంటే ఇక్కడ అమర్ మాత్రం గాజువాకలో తన సొంత మేనిఫెస్టోను వివరిస్తూ హడావుడిపై ఆ పార్టీ పెద్దలే నోరెళ్లబెడుతున్నారు. జగన్ చెప్పిన పార్టీ మేనిఫెస్టోను పక్కనపెట్టి తన సొంత మేనిఫెస్టోను ప్రకటించడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. తాను పోటీ చేస్తున్న గాజువాక నియోజకవర్గానికి ప్రత్యేక మేనిఫెస్టో అంటూ అమర్ గత రెండు రోజుల క్రితం తన కార్యాలయంలో విడుదల చేశారు. అయితే గాజువాకను పట్టిపీడిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, అదానీ గంగవరం పోర్టు కార్మికులు, నిర్వాసితుల సమస్య, హౌస్ కమిటీ, ఏపీఐఐసీ బాధితుల ఇబ్బందులను పక్కన పెట్టడంతో గాజువాక ప్రాంత వాసులు మండిపడుతున్నారు. అక్కడి సమస్యల్ని పక్కన పెట్టి తన సొంత అజెండాను మేనిఫెస్టోలో అమర్ చెప్పడం చూస్తుంటే గుడ్డు మంత్రికి పబ్లిసిటీ తప్పితే ప్రజలకు న్యాయం చేద్దామన్న లక్ష్యం ఏ కోశానా కనిపించడం లేదనీ ప్రజలు ఎద్దేవా చేస్తున్నారునియోజకవర్గంలోని యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలెప్మెంట్ కోర్సుల్ని అభివృద్ధి చేస్తామని, గాజువాకలో ఉన్న పరిశ్రమల ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, అక్కడి ఎంఈఎస్ఎంఈ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, యారాడ తీరాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం, విశాఖ స్టీల్ ప్లాంట్ నుప్రైవేటీకరణను అడ్డుకోవడం, గాజువాకలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం ఫ్లై ఓవర్ నిర్మాణం, గంగవరం పోర్టు నుంచి తలెత్తుతున్న కాలుష్య కారకాల్ని నియంత్రించడం వంటివి చేస్తామంటూ చెప్పుకొచ్చారు. మరి ఇన్నాళ్ళూ మంత్రి గా ఉండి ఇవన్నీ ఎందుకు చేయలేకపోయారు? అంటూ ఇక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆందోళన కొనసాగుతున్న కనీసం కన్నెత్తి చూడని అమర్ నాథ్‌గంగవరం పోర్టు కార్మికులు గేట్కు తాళాలు వేసి మరీ తమ ఆందోళనను రోజుల తరబడి కొనసాగిస్తున్నారు. గతేడాది అక్టోబర్లో మంత్రి అమర్నాథ్ సమక్షంలోనే జిల్లా కలెక్టర్ చర్చలు జరిపి ఈ యేడాది మార్చినాటికి సమస్యే లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకూ అవేవీ నెరవేరకపోవడంతో కార్మికులు మళ్ళీ ఆందోళనకు దిగారు. తన నియోజకవర్గ పరిధిలోనే ఉన్న ఈ సమస్యను దావోస్ మంత్రి కనీసం పరిష్కరించలేకపోయారు. మాట నెరవేర్చుకోలేకపోయారు. కనీసం కార్మికుల్ని పరామర్శించలేదు. సమస్య ను పార్టీ పెద్దల దృష్టికి తీసుకు వెళ్లడంలోనూ విఫలమయ్యారు. అదే విధంగా స్టీల్ ప్లాంట్ సమస్య ను కూడా గాలికి వదిలేశారని జనం గుడివాడ పై మండి పడుతున్నారు.

## బాలయ్యబస్సు యాత్ర కు విశేష స్పందన

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కరూ సైనికుల లా పని చేయాలన్నారు . అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్,, టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజును గెలిపించాలన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, జనసేన ఇన్చార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు, తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, స్థానిక టిడిపి నాయకులు కొండయ్య నాయుడు, ముచ్చర్ల సూర్యనారాయణ,

గోకివాడ శివరామకృష్ణ, గేదెల సత్యనారాయణ, కనిశెట్టి మత్స్యరాజు, బొడ్డేడ నాగ గంగాధర్ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, చోడవరం, రావికమతం, బుచ్చయ్యపేట ,రోలుగుంట మండలాలకు చెందిన టిడిపి ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## పసిపిల్లలతో ఎన్నికల ప్రచారం

### విష సంస్కృతి కి తెరతీసిన బిజెపి

### ఎలక్షన్ కమిషనర్ కు పిర్యాదు చేస్తాం సిపిఎం

**అనకాపల్లి మే 4, మేజర్‌న్యూస్:**జిల్లా లోని ఎన్ డి ఎ కూటమి అభ్యర్థి సిఎం రమేష్ గెలుపు కోసం వేలాది మంది పసిపిల్లలతో ప్రచారం చేయిస్తున్నారని ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని దీనిపై ఎలక్షన్ కమిషనర్ కు పిర్యాదు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పెర్కొన్నారు శనివారం అయిన ఓప్రకటన విడుదల చేసారు,పిల్లలకు పాఠశాలలు సెలవులు రావడంతో వారికి డబ్బులు అశ చూపించి బిజెపి అభ్యర్థి పసిపిల్లలతో ప్రచారం చేయిస్తున్నారని అందులోను అడాపిల్లలతో చేయిస్తున్నారని వారికి సెక్యూరిటి ఎవరు కల్పిస్తారని ప్రశ్నించారు? ఎలక్షన్ కమిషనర్ జోక్యం చేసుకోని వెంటనే అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేసారు, దేశంలో జరుగుతున్న ఈఎన్నికలు అత్యంత ముఖ్యమైన ఎన్నికలని దీని ప్రదాన్యతను ప్రజలు గుర్తించాలని తెలిపారు, సిఎం రమేష్ లాంటి పారిశ్రామిక వేత్తలను వలస తీసుకువచ్చి అనకాపల్లి పార్లమెంట్ లో పోటి చేయించి బిజెపి ఎలాగైనా గెలవడం కోసం కిరాయి మనుషులు పెట్టి ప్రచారం చేయించే విష సంస్కృతి జిల్లా లోని ఎర్పడుతుందని అవేదన వ్యక్తం చేశారు,ఇప్పటికే జిల్లా లోని వేలాది మంది కాసాయి మోకలను దింపి డబ్బు మద్యం పంపాకానికి సిద్ధం చేయడం జరిందన్నారు దీనికి తోడు పసిపిల్లలతో ప్రచారానికి పూనుకోవడం ఇది

ప్రజాస్వామ్యానికి ప్రమాదామని తెలిపారు ఇటువంటి వ్యక్తులను పార్లమెంటుకు పంపిస్తే తీవ్ర ప్రమాదం ఎర్పడు



తుందని తెలిపారు మోడీ మూడవ సారి గెలిస్తే భవిష్యత్ లో ఎన్నికలు ఉండవని రాజ్యంగాన్ని పూర్తిగా రద్దు చేస్తారని రాజకీయ విశ్లేషకులు చేబుతున్నారని దిన్ని ప్రజలు అర్థం చేసుకోని ఎన్ డి ఎ కూటమిని ఓడించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని విజ్ఞప్తి చేశారు గడిచిన పదిసంవత్సరాల్లో దేశంలో నిరుద్యోగం పెరిగి పోవడం ప్రభుత్వ రంగసంస్థలు పబ్లిక్ సెక్టార్లు మూతపడ్డాయని తెలిపారు విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి బారి పరిశ్రమలు అమ్మడానికి సిద్ధం చేయడం స్పెషల్ స్టేటస్ రైల్వే జోన్ లాంటి వాటిని అమలు చేయకపోవడం వంటి చర్యలు ప్రమాదకరమని తెలిపారు ప్రజలు బిజెపి వేసిన ప్రతి ఓటు దేశానికి చేటు తెస్తుందని గుర్తించాలని తెలిపారు అందకని ఓటు వేసె ముందు ప్రతి ఒక్కరు అలోచించి ఎన్ డి ఎ కూటమికి వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు

## అనకాపల్లి పార్లమెంట్ ఎన్నికల డిప్యూటీ పరిశీలకుడిగా కొండా రాజీవ్

అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల డిప్యూటీ పరిశీలకుడిగా కొండా రాజీవ్ నియమితులయ్యారు. పార్టీ అధినేత వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాలు మేరకు ఈ నియామకం జరిగినట్టు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన లో తెలియజేసింది. తన పై నమ్మకంతో ఈ భాద్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి, రీజినల్ కోర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బా రెడ్డి గారికి కొండా రాజీవ్ ధన్యవాదాలు తెలియజేసారు. తూర్పు కాపు సామజికవర్గాని కి చెందిన రాజీవ్ ఇప్పటికే జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గా మరియు వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు.



## జనసేన పార్టీ లో చేరన వంద ముస్లిం కుటుంబాలు



**విశాఖపట్నం, మే 4, మేజర్‌న్యూస్:** 34 వార్డ్ లో ముస్లిం కుటుంబాల సంపూర్ణ మద్దతులి 34 వ వార్డులో అచ్చంపేట మసీదు చెందిన 100 కుటుంబాలు ముస్లిం కుటుంబాలు దక్షిణ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన ముస్లింలకు జనసేన కండువా వేసి వంశీ కృష్ణ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం కుటుంబాలు తమపై చూపిస్తున్న ఆప్యాయత అనురాగాలను ఎన్నటికీ మర్చిపోలేనని ,తప్పకుండా ప్రభుత్వ నుంచి రావలసిన సంక్షేమ పథకాలు, రాయితీలు ప్రతి ఇంటికి చేరేలా తమ వంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ముస్లిం కుటుంబాల పై ప్రత్యేక దృష్టి సారించి వారికి సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు .కార్యక్రమంలో ఆరిఫ్ ,మదీనా, హర్షద్ , వాసిన్,వల్లి, యాసిన్, సబీర్, బషీర్ ,గౌస్ బాబు ,అన్వర్ ,ముజఫర్ ఆలీ, రంజాన్ ,రబ్బాని, గౌస్, నజీం, బషీర్ ,వల్లి , తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.%---

# ప్రతీ రక్త దాత, ఒక వైద్యునితో సమానము

**- శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ బరాటం సంతోష్ - ప్రాణాలు కాపాడే బాధ్యత మనందరిదీ**

**- లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్**



**శ్రీకాకుళం, మే 4, మేజర్‌న్యూస్:** ప్రతీ రక్త దాత, ఒక వైద్యునితో సమానమని శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ అధ్యక్ష్యులు బరాటం. సంతోష్, ఉపాధ్యక్ష్యులు పాల కొండ. ప్రశాంత్ అన్నారు. స్థానిక లైన్స్ బ్లడ్ బ్యాంకులో రక్త నిధి తక్కువ ఉండటంతో రక్త దాతలు కొరకు శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ ను సంప్రదించగా స్పందించిన సన్నిధానం ట్రస్ట్ శిష్య బృందం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ రక్తపు సిరాను లైన్స్ బ్లడ్ బ్యాంకులో అందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష్యులు బరాటం సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో రక్త నిల్వాలు తక్కువుగా ఉన్నాయని, ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆలోచించి స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. మనమిచ్చే రక్తం ఎంతో మంది ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం. సునీల్ మాట్లాడుతూ ప్రాణాలు కాపాడే బాధ్యత మనందరిదని, దాతలు రక్తదానం చేస్తేనే, రక్త నిధిలో నిల్వాలుంటాయని, ఈ ఈ రోజు నిల్వాలు లేక ఇబ్బందిపడుతున్నామన్నారు. సంప్రదించిన వెంటనే స్పందించిన ఉర్లం. శివతేజ, శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ సభ్యులకు, రక్త దాతలైన శిష్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బరాటం సాయిసంతోష్, శనపల రాజులు , శనపల మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండ మండి పోద్ది జాగ్రత్త

**అస్సలు ఇంటి నుంచి బయటకు రావద్దు**

**నరసన్నపేట, మే 4, మేజర్‌న్యూస్:** ఆదివారం 15 మండలాల పరిధిలో వడగల్పులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలి. ఎండదెబ్బ తగలకుండా టోపీ,గొడుగు,టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలి. వృద్దులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె జబ్బులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని విపత్తుల సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.



# కళాశాల రహదారిలో వాహన రాకపోకలు నిషేధం

**ఎస్ఐ బి. అశోక్ బాబు**



**నరసన్నపేట, మే 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నేపథ్యంలో ఎన్నికల నియమ నిబంధన లను అనుసరించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కళాశాల రోడ్డు వెంబడి వాహన రాకపోకలను నిషేధిం చడం జరిగిందని వాహనదారులు ఈ విషయాన్ని గమనించి పోలీసు వారికి సహకరించవలసిందిగా నరసన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ బి. అశోక్ కుమార్ తెలియజేశారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల గుండా తమ రాకపోకలు సాగించుకోవాలని, బ్యాలెట్ ఓట్ వినియోగిం చుకునే ఓటు హక్కు కలిగినవారికి ఓపిఓలు ఇతర సిబ్బందికి.

బూత్ ఏజెంట్లకు మాత్రమే కళాశాల లోపలికి ప్రవేశం ఉంటుందని, ఇతరులకు ప్రవేశం లేదు అని తెలియజేశారు. ఈ నియమావళి ఆది సోమవారాలలో అమలులో ఉంటుందని అందరూ సహకరించాలని ఎస్సై అశోక్ బాబు విజ్ఞప్తి చేశారు.

# టీడీపీ హయాంలోని మత్స్యకారులకు సంక్షేమం అభివృద్ధి

**ఉమ్మడి కూటమి అభ్యర్థి గొండు శంకర్**



**శ్రీకాకుళం, మే 4, మేజర్‌న్యూస్:** మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని పొట్టి శ్రీరాములు మార్కెట్లోని చేపల మార్కెట్లో మత్స్యకారులతో శనివారం నిర్వహించిన ముఖాముఖీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా చేపల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బుర్రా సత్తిబాబు, 400 కుటుంబాలతో కలసి వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి గొండు శంకర్ కండువాలను వేసి పార్టులోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ అధ్యక్షతన మార్కెట్ పరిసర డివిజన్ల ఇంచార్జిలు మైలపల్లి నర్సింహామూర్తి, బుర్రా ప్రసాద్, కొమర కమల, రాజు, బుర్రా సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన ముఖాముఖీ కార్యక్రమంలో గొండు శంకర్ మాట్లాడుతూ పార్టీ స్థాపించి న నాటినుంచి టీడీపీకి మత్స్యకారులు అండగా వుంటూ వచ్చారన్నారు. అదేవిధం గా వారి సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి టీడీపీ కృషి చేసిందని గుర్తు చేసారు. మ త్స్యకారులకు 50 ఏళ్లకే పెన్షన్ మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వాని దేనన్నారు.గత అయిదేళ్ల వైకాపా పాలనలో మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం ప్రభు త్వం పట్టించుకో లేదని ఆరోపించారు. ఇతర దేశాల్లో చిక్కుకున్న మత్స్యకారులను స్వగ్రామాలకు రప్పించడం లో ఎంపీ రామ్మోహన్ నాయుడు కృషి ఏ ఒక్క మత్స్యకారుడు మరచిపోలేనిదని చెప్పారు. త్వరలో అధికారంలోకి రానున్న ఎన్డియే హయాంలోనూ మత్స్యకారులకు ప్రాధాన్యత కల్పించడం జరిగిందని చెప్పారు. బోట్ల మరమ్మతులతో పాటు కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటుకు ఆర్థిక సహా యం అందజేయడం జరుగుతుందన్నారు. జీవో 217ను రద్దు చేస్తామని, వేట విరామ సమయంలో 20వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎన్డియే కి మద్దతు పలుకుతూ కూటమి విజయానికి కలసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవ ర్గంలో కూటమి ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు హ్యాట్రిక్ విజయాన్ని అందజేసి మోడీకి, ఎమ్మె ల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాల ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల ఇంచార్జిలు, అనుబంధ విభాగాల నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్పు కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారు

**: నారా రోహిత్**

**పలాస/మందస, మే 4, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర్ శివాజీ కుమార్తె గౌతు శిరీష ఎన్నికల ప్రచారం భాగంగా పలాస నియోజకవర్గం మందస మండల పరిధిలో ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీష కు మద్దతు తెలుపుతూ ఎన్నికల ప్రచారంలో శనివారం సినీ హీరో నారా రోహిత్ పాల్గొన్నారు.. అనంతరం పలాస టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే కచ్చితంగా చంద్రబాబు నాయుడు రావాలన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలంటే కచ్చితంగా చంద్రబాబు అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు.



# కూటమిపాలన తోనే అభివృద్ధి, సంక్షేమము

**- ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి - తెలగవలసలో వైసీపీ వీడి టీడీపీలో చేరికలు**

**నరసన్నపేట, మే 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం ఉర్లాం పంచాయతీ పరిధిలో చింతవానిపేట, జగ్గు నాయుడుపేట, బడ్డవానిపేట మతలబుపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన ఉమ్మడి టిడిపి అభ్యర్థి బగ్గు రమణమూర్తి. చంద్రబాబు పాలనతోనే అభివృద్ధి సంక్షేమము సమపాలలో అందుతుందని రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబుకు తోడుగా నిలవాలని సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులు నిర్వహిస్తున్న ప్రాంతాలలో ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అందరీ అభివృద్ధికిదోహదం చేస్తాయని,కేంద్ర ప్రభుత్వ సహకారంతోఉపాధి హామీ కూలి రేట్లు పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని, వ్యవసాయ దారులకు ఉపయోగపడే పనులకు ఉపాధి హామీ పథకము ద్వారా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను రాబోయే ప్రభుత్వంలో చేపడుతామని, జనసేన బిజెపి తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన పాలనందించేందుకు కూటమిగా ఏర్పడ్డాయని ప్రజలందరి సంక్షేమానికికూటమి అభ్యర్థులనే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా తెలగవలస వైకాపా పార్టీ నాయకులు పూతి గణపతిరావు ఐదు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రమణమూర్తి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓటుకై బారులు తీరిన ఉద్యోగులు



**నరసన్నపేట, మే 4, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియశనివారం ప్రారంభమైంది. నరసన్నపేట నియోజకవర్గంలో ఎన్నికల విధులలో పాల్గొనే మొత్తం సిబ్బంది 3647 మందికి గాను శనివారం పిఓ, ఏపీవో లకు బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్లో 781 మంది పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలాల వారీగా ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులు నరసన్నపేట మండలం 298 మంది, జలుమూరు మండలం136 మంది, పోలాకి మండలం 163మంది, సారవకోట మండలం 184 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బ్యాలెట్ ఓటు వినియోగముకై ఉద్యోగులు ఉదయం నుండే బారులు తిరిగి ఎండను సైతం లెక్కచేయకుండా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఆది, సోమవారాల లోమిగిలిన ఎన్నికల సిబ్బందికి బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, శనివారం నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటలకు వరకు సజావుగా కొనసాగిందని నరసన్నపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మోహన్రావు తెలియజేశారు.

# వికసిత్ ఆంధ్ర - వికసిత్ భారత్ పోస్టర్ ఆవిష్కరణ



**కొత్తూరు, మే 4, మేజర్‌న్యూస్:** వికసిత ఆంధ్ర - వికసిత భారత పోస్టర్ కరపత్రాన్ని బీజేపీ నియోజక వర్గ నేత సిరిపురం తేజేశ్వరరావు శనివారం ఆవిష్కరించారు.సిరిపురం పార్టీ కార్యాలయం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు బిల్లింగి ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పోస్టర్ ను సిరిపురం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలంటే యన్ డి ఎ కూటమి అధికారంలోనికి వచ్చినప్పుడే ప్రజల అకాంక్ష నెరవేరుతుందని అన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్ రావాలంటే ఇటు రాష్ట్రంలోనూ అటు కేంద్రంలో బిజెపి కూటమి అధికారం లోనికి రావాలని వారన్నాను. రాష్ట్రభివృద్ధికై మోడీ ప్రభుత్వం చేసిన కేటాయింపులు వివిధ పథకాలను వివరించారు. పేదలకు పక్కాఇల్లు, రైతులకు చేయూత, మహిళల కు ప్రధామంత్రి ఉజ్వల యోజన క్రింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారులు, వివిధ పతకాలు అమలు తీరును లెక్కలతో వివరించారు. వైసీపీ అవినీతి, ఆరాచక పాలన పోవాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు.యన్ డి ఎ కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకోని అభివృద్ధి సాధిద్దామని అన్నారు. సమావేశంలో దుక్క శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సలాన శరత్ , ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురి కావొద్దు డాక్టర్ అపర్ణ



4, **మేజర్‌న్యూస్:** మండల పరిధి లో ఆరీక తోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉం డడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉదయం 10 గంటల లోపు బయటి పనులు చూసుకుని ఇంటి వద్దనే ఉండాలని సాయంకాలం నా లుగు దాటాక బైటఎ నులకు వెళ్లాలని ఆయన సూచించారు వడదెబ్బకు

పాటించవలసిన సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలని ఎక్కువ మజ్జిగ కొబ్బరి నీళ్లు మంచినీళ్లు ఎక్కువ తీసుకో వాలని సూచించారు ప్రతి ఓకరుకాటన్ దుస్తులు ధరించాలని ఎక్కువ చెమటలు పట్టినప్పుడు స్థానిక పిహెచ్సికి వచ్చి డాక్టర్ సంప్రదించాలని సూచించారు.

### ఎల్ కోటలో అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా వైద్యాధికారి

## వీధులలో నిర్లక్ష్యము వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక



**లక్కవరపుకోట, మే 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కర్ రావు శుక్రవారం ఎల్ కోట బొద్దాం వేపాడ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యాధికారులు సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు ఈ శబ్దర్భంగా వేసవిలో వడదెబ్బ మీద అవగాహనా, ఎన్నికల వీధులలో భాగంగా ఫస్ ఫస్ట్ ఎయిడ్ డ్యూటీ , మలేరియా, డెంగీ జ్వరలాపై మాత శిశు సంరక్షణ సేవాలాగురించి సిబ్బంది కి అవగాహన కల్పించారు.

అలాగే ప్రజలకు అందించే ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేసారు ప్రజలకు అందించే ఆరోగ్య సేవలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను సిబ్బందిని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో జిల్లా మలేరియా అధికారి స్ప్రేయింగ్ గురించి వివరించారు .ఈ కార్యక్రమం లో డీ ఎం ఎచ్ ఓ , డీ ఎం ఓ , మూడు పీ ఎచ్ సి వైద్యధికారులు సిబ్బంది పాల్గొనిరి.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలన

### : మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి - త్రాగు నీరు, ర్యాంపులు ఏర్పాటు చేయాలి

**బొబ్బిలి, మే 4, మేజర్‌న్యూస్:** కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా మునిసి పల్ అసిస్టెంట్ఇంజినీర్, వార్డు ఎమినిటీ సెక్రటరీలు మరియు బూత్ లెవెల్ ఆఫీసర్లతో పురపాలక సంఘ పరిధిలో గల పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. విద్యుత్ సరఫరా, నీరు మొదలగునవి ఏర్పాటు చే యాలని మరియు పోలింగ్ కేంద్రా లకు రాంపులను నిర్మించాలని



## మాక్ పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆర్ ఓ



**సాలూరు, మే 4, మేజర్‌న్యూస్:** సాలూరు శాసన సభ నియోజక వర్గంలో ఇ వి ఎం మాక్ పోలింగ్ ప్రక్రియను శనివారం చేపట్టారు. శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి. విష్ణు చరణ్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లు తనిఖీ చేశారు. ఇ వి ఎం లలో గుర్తుల లోడింగ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు సింహాచలం, ఆనంద కుమార్, ఎం పి డి ఓ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎండల తీవ్రతపై

## ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### - జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు వెల్లడి

### - ఉపాధిహామీ వేతనదారులకు అవగాహన కల్పించిన డాక్టర్ జగన్మోహనరావు

**గరుగుబిల్లి, మే 4, మేజర్‌న్యూస్:** ఎండతీవ్రతల దృష్ట్యా తీసుకో వాల్సిన జాగ్రత్తలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఒ) డాక్టర్ తెర్లి జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన శనివారం బూర్జ గ్రామ పరిధిలో ఉపాధిహామీ పథకం వేతనదారులకు వేసవి ఎండలు తీవ్రత దృష్ట్యా వడదెబ్బ, డీహైడ్రేషన్ కు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎంఒ జగన్మోహ నరావు మాట్లాడుతూ ప్రస్తుతం బయట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న కారణంగా శరీరం ఎక్కువ నీరు, లవణాలను కోల్పోతుందని, వాటిని ఎప్పటికప్పుడు భర్తీ చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈమేరకు నీరు, నిమ్మరసం, మజ్జిగ, ఓఆర్ఎస్, కొబ్బరినీళ్లు, ఇంకా ఇంటి వద్ద అందుబాటులో ఉన్న ద్రావణాలు తరచుగా తీసుకోవాలన్నారు. పనుల నిమిత్తం ఉదయం ఇంటి దగ్గర బయలుదేరే ముందు తప్పని సరిగా ద్రవరూపంలో ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచిం చారు. విధిగా త్రాగునీరు వెంట తీసుకు వెళ్లాలని తెలియజేశారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు వైద్య సిబ్బంది వద్ద గ్రామాల్లో అందుబాటులో ఉన్నాయ న్నారు. ఈసందర్భంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ ను నీటిలో కలిపే విధానాన్ని అక్కడ వైద్య సిబ్బందిచే చేసి చూపించి, వేతనదారులచే ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని తాగించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ వడదెబ్బకు గురయ్యే సమయంలో తలనొప్పి, తలతి రగడం, వికారం, జ్వరం, స్పృహ కోల్పోవడం, అపస్మారక స్థితి మొదలగు లక్షణాలు ఉంటాయని వివరిస్తూ, ప్రాథమికంగా వెంటన చేపట్టాల్సిన చర్యలను అందరికి అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే దగ్గర్లో చల్లని నీడ ప్రదేశానికి తీసుకువెళ్ళి, తడిగుడ్డతో శరీరాన్ని రుద్దుతూ ఉండాలని, స్పృహలో ఉన్నప్పుడే మాత్రమే నీరు త్రాగించాలని అన్నారు. ఇంకా అపస్మారక స్థితిలో ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రానికి, ఆసుపత్రికి తరలించాలన్నారు. గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి తెలియజేశారు. పిల్లలకు తరచుగా నీరు త్రాగించాలని ఎవరికైనా జ్వరం అనిపిస్తే వెంటనే తెలియ జేయాలన్నారు. దీర్ఘకాలిక రోగులు, గర్భి ణీలు, వృద్ధులు మరింత జాగ్రత్తలు పాటించాలన్నా రు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ గోపాల్, వైద్య సిబ్బంది గాయిత్రి, నరసమ్మ, వెంకటేష్, ఆశా కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రేవేటు ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి



**పాలకొండ, మే 4, మేజర్‌న్యూస్:** ప్రేవేటు ఆసుపత్రులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ కె. విజయపార్వతి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె పట్టణంలో శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ,శ్రీ కోట దుర్గ, వివిఎస్ హాస్పిటల్స్, పిఎంఆర్ దయాగ్నోస్టిక్ సెంటర్,లిఖిత స్కానింగ్ సెం టర్‌లను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగుల ఆరోగ్య తనిఖీ వివరాల రికార్డులు, ల్యాబ్, రోగులు వేచియుండు హాల్, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పాటిస్తున్న తీరు, టాయిలెట్ల నిర్వహణ మొ దలగునవి పరిశీలించారు. ఆసుప త్రుల్లో జరుగు కాన్పుల వివరాలు హెచ్ఎంఐఎస్ పోర్టల్ ఆన్లైన్ నమోదు చేయాల న్నారు. నోటిఫైడ్ వ్యాదులు అయిన మలేరియా, డెంగ్యూ , చికెన్ గున్యా తదితర కేసులకు చికిత్సతో పాటు ఎల్ ఫారం నింపి వైద్యారోగ్య శాఖ కార్యాలయానికి తెలియప ర్చాలన్నారు. ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఆరోగ్య సూచనలు,నిబంధనలు తెలియజేసే చార్టులను ఆసుపత్రుల్లో ప్రదర్శించాలన్నారు. పరిశీలనలో డిప్యూటీ డెమో వై. యోగీశ్వర రెడ్డి ఉన్నారు.

# 125 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగం



**అరకులోయ, మే 4, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగుల్లో 125 మంది ఉద్యోగులు తొలి రోజు పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకున్నట్టు అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆయన విలేకరులతో శనివారం మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు మొదటి రోజు పోస్టల్ బ్యాలెట్ లను సకాలంలో సక్రమంగా సద్వినియోగ పరుచుకున్నార న్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను నిర్వహించి నట్టు ఆయన చెప్పారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఫారం12లో దరఖాస్తు చేసుకుని పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకున్నట్టు ఆయన తెలిపారు. రంపచోడవరం, పాడేరు, అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఉద్యో గులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగిం చుకుంటున్నట్టు రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో అభిషేక్ స్పష్టం చేశారు. అంతకుముందు రిటర్నింగ్ అధికారి పోస్టల్ బ్యాలెట్ ను ఉద్యోగులు వినియోగిస్తున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# అరకులోయలో హెూమ్ ఓటింగ్ ప్రారంభం



**అరకులోయ, మే 4, మేజర్‌న్యూస్:** అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో హెూం ఓటింగ్ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు ఈ హెూమ్ ఓటింగ్ ప్రక్రియను ఏర్పాటు చేశారు. మొదటిరోజు 85 సంవత్సరాల వయస్సు పైబడిన 20 మంది వికలాంగులు, వృద్ధులు ఓటింగ్ లో పాల్గొన్నారు. అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికార బృందాలు వికలాంగులు, వృద్ధులను సమీకరించి వారి చేత ఓటింగ్ చేయిస్తున్నారు. రహస్య పద్ధతిలో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల ప్రత్యేక అధికార బృందాలు వృద్ధులు, వికలాంగులకు ఓటింగ్ విధానంలో సహాయపడుతున్నారు. హెూమ్ ఓటింగ్ ప్రక్రియను కొనసాగించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకున్నట్టు తెలిసింది. హెూమ్ ఓటింగ్ నిర్వహణ తీరును పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, రిటర్నింగ్ అధికారి వి. అభిషేక్ శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు సహాయాధికారి ఎం. వెంకటేశ్వరరావు, పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పీఎస్ కుమార్, స్థానిక ఎంపీడీవో సిహెచ్.వెంకటేష్, మండల విద్యాశాఖ అధికారిణి పి.భారతిరత్నం, ఎన్నికల ప్రత్యేక అధికార బృంద ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్లాబ్ పెచ్చులూడి చిన్నారి మృతి



**పాలకొండ, మే 4, మేజర్‌న్యూస్:** మండలం వెలగవాడ గ్రామంలో విషాదం ఆలముకున్నాయి.శనివారం ఉదయం ఇంటి స్లాబ్ పెచ్చులూడి 3 నెలల చిన్నారి (ఊహా రాణి)మృతి చెందింది. రాత్రి ఉక్క పోతతో ఇంటి గడపలో కుటుంబ సభ్యులు నిద్ర.పోయారు తెల్లవారు. జామున స్లాబ్ పెచ్చు ఉడడంతో తలకి బలమైన గాయం తగిలి చిన్నారి మృతి చెందింది. చిన్నారి అమ్మ,అమ్మమకు స్వల్ప గాయాలు అయ్యాయి. వెలగవాడ గ్రామంలో విషాదా ఛాయాలు నెలకొంది.

# పి భో బిజెపి నుండి వైసీపీలోకి చేరికలు

**పరవాడ, మే 4, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే అదీప్ రాజ్ తో కలిసి పనిచేయాలని తాను వైసీపీ పార్టీలో చేరుతున్నారని పి.భోణంగి కిచెందిన గండి సూరిబాబు అన్నారు.మండలం లో గల పి బోనంగి గ్రామంలో వైసిపి నాయకులు మాజీ ఎంపిటీసీడెక్క శ్రీనివాసరావు సమక్షంలో ఇటీవలే బిజెపిలో చేరిన గండి సూరిబాబు వైకాపాలో చేరారు. పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నం రెడ్డి అదీప్ రాజ్ వైకాపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా గండి సూరిబాబు మాట్లాడుతూ పి బోనంగి గ్రామంలో ఈ కూటమి రాజకీయాలు నాలాంటోళ్ళకి సరిపోవని నిన్న కాక మొన్నటి వరకు నువ్వెంత అంటే నువ్వెంతఅనే కత్తులు చూసుకునే నాయకులు కలిసిపోయిన తీరు ప్రజల్లో చర్చికి దారి తీయడంతో అలాంటి నీచ రాజకీయాలు నాకు చేతకావని ఎన్ని పార్టీలు కలిసిన నేను ఒక్కడినే పోటీ చేస్తాను అన్న పులిలాంటి జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడడం అంటే నాకు ఇష్టమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగుండ సంజీవరావు, కప్పరాడ శ్రీనివాసరావు, పి బోనంగి వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### పంచకర్ల గెలుపే లక్ష్యంగా

## ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూన్న చింతకాయల



**పరవాడ, మే 4, మేజర్‌న్యూస్:** పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేస్తూన్న పంచకర్ల రమేష్ బాబు కి గాజు గ్లాసు గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అలాగే ,అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ బాబు కి కమలం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఉమ్మడి జీల్లా పంచాయతీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ,ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు ఆధ్వర్యంలో మత్స్యకార గ్రామాలు అయిన ,ముత్యాల మ్మపాలెం దిబ్బపాలెం లో ,ఇంటింటికీ ( ప ´ చ ా ం ´ ం నిర్వహించారు. ముత్యాలమ్మపాలెం అభివృద్ధి పంచకర్ల తోనే సాధ్యమని వివరించారు . ఈ కార్యక్రమంలో ,మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు, మండలం కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న,మాజీ కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు , సొసైటీ మత్స్యకార నాయకులు కోవిరి పెద్దముత్యాలు ,వైస్ ప్రెసిడెంట్ సూరాడ పెంటయ్య , తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు ,అర్జిల్లి తాతారావు , కోవిరి సోములు ,దిబపాలెం గ్రామ పూజారి చింతకాయల గుడ్డి మసేను ,మరియు వార్డు మెంబరులు ,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు. 222